# అద్దం మీద ఆవిరి

డా. ఎ. సుబ్బారావు

శ్రీరామచంద్రపురం కాలనీ రాత్రి 10 గంటలయేసరికి నిర్మానుష్యమైంది.

డిసెంబర్ చిరుచలిలో పొగమంచులోంచి వీధి ట్యూబ్‌లైట్లు కాంతి కిరణాలని మెల్లిగా ప్రసరింపచేస్తున్నాయి.

మొదటి ఆట సినిమా చూసి హుషారుగా నడిచి వెళ్తూ, ఒక ఇంటివారగా ముడుచుకు పడుకున్న కుక్క మీదకి రాయి విసిరి, దెబ్బతాకాక, విలవిల్లాడి, హృదయ విదారకంగా ఏడుస్తుంటే ఆనందంగా ఈలవేస్తూ కదిలి వెళ్ళేడు ఒక భావి నాయకుడు.

"ఛ! ఈ వెధవకుక్కలని చంపిపారేయాలి, చూడండి దాని అరుపు" అని ఈసడించింది సుందరి, దుప్పటిని మీదకి లాక్కుంటూ. అలిసి పోయి నిద్రలోకి జారబోతున్న రవికి సుందరి మాట తెలివి తెప్పించినా, ఏమీ మాట్లాడలేదు.

"అబ్బ! ఇలా పడుకుంటే అలా నిద్రముంచుకు వచ్చేస్తుంది మీకు. ఆ దిక్కుమాలిన కుక్కవల్ల నా నిద్ర తేలిపోయింది. ఏమైనా కబుర్లు చెప్పండి" అంది సుందరి దగ్గరగా జరుగుతూ.

"అర్ధరాత్రౌతుంది. రేపు నాకు ఆఫీసు పని ఉంది. ఇప్పుడు కబుర్లు ఏమిటి'" అన్నాడు రవి.

"పగలంతా మీ ఆఫీసులో ఆడాళ్ళతో కబుర్లు చెబుతారు, నాకు ఎందుకు చెబుతారు లెండి. నేనేమీ గడి గడికి పైట జార్చే పద్మని కాదుగా" అంది అసహనంగా సుందరి. ఇదేమీ కొత్త ధోరణి కాకపోయినా, లోతుగా తెలియకుండా అలాలేని మూడవ వ్యక్తి గురించి అంత నీచంగా మాట్లాడడం చూసి బాధవేసింది. ఊరుకోనూలేక, సహించనూలేక మధనపడి...

"అలా ఆఫీసులో పనిచేసే ఆడవాళ్ళ గురించి నీచంగా మాటలాడకు, నీకు ఏమీ తెలీదు" అన్నాడు రవి చివరికి.

"సర్లేండి! మీరు దానిని సమర్ధించకేం చేస్తారు. నేనూ రేపటి నుంచి పైట జార్చేదా?" అంది వ్యంగ్యంగా సుందరి.

రవికి పూర్తిగా తెలివచ్చింది. ఘాటుగా సమాధానం చెబుదామని ఉన్నా ఒకసారి వాదనకి దిగితే తనని తాను తమాయించుకోలేడు. మధ్యాహ్నం సుందరి నిద్రపోతుంది. కాని రాత్రి సరిగ్గా నిద్రలేకపోతే ఆఫీసు పని దెబ్బతింటుంది తనకి.

"ఏం మాట్లాడరు! అవునులెండి ఇంట్లో భార్య నిండుగా కప్పుకోవాలి బయటవాళ్ళు ఎలా చేసినా! లేకపోతే మీ పరువు పోదూ?' అంది కయ్యానికి దువ్వుతూ.

నైలాన్ జార్జెట్ చీరలు జారతాయని పమిట కావాలని జార్చరన్న నిజాన్ని చెప్పాలని ఉంది రవికి. ఆఫీసులో పని చేసేటప్పుడు నలుగురితో మాట్లాడాల్సి వస్తుందనీ, ప్రతిచర్యకీ ఏదో విపరీతార్థం కల్పించడం తప్పని చెబుదామనీ ఉంది. తెలియని వాళ్ళకి చెప్పవచ్చు, కాని తెలిసే అలా కావాలని అంటున్న వ్యక్తికి చెప్పి ఏం లాభం? అదో రకమైన సినిమా సైకాలజీని వాడుతుంది సుందరి. ఉదాహరణకి పద్మని తను సమర్థిస్తే దాని వలలో పడుతున్నారు అంటుంది. సమర్ధించకుండా ఊరికే ఉంటే నిసురుల ధోరణి తగ్గదు.

కాకినాడ దగ్గర పల్లెటూర్లో పెరిగినా గత పదిహేనేళ్ళుగా హైదరాబాదు వచ్చేక మార్పు వచ్చి ఉండాల్సింది సుందరిలో. కాని ఆలోచనా ధోరణిలో మార్పులేని సుందరిని చూస్తే విచారమేస్తుంది. మాటలాడకుండా రెండవ వైపు తిరిగేడు నిద్రకి రవి. భర్త దగ్గరనుంచి ఏమీ రియాక్షన్ రాకపోవడంతో చిన్నగా నవ్వుకుంటూ మొహం మీదకి దుప్పటిని లాక్కుంది సుందరి.

* * *

ఆరుగంటలకి ఇంటికి వచ్చి జోళ్ళు విప్పుకుంటున్న రవికి నేగోణీల వాసన తగలగా ఆశ్చర్యంగా తలెత్తేడు. టేబిల్‌మీద నేగోణీలు కాఫీ పెడుతూ వెలిగిపోతున్న సుందరి కనిపించింది.

"ఏమండీ, ఇది మీరు విన్నారా?" అనడిగింది సుందరి.

"ఏది?"

"అబ్బ! ఎలా చెప్పాలో తెలియడంలేదు. తలచుకుంటేనే జుగుప్సగా ఉంది" అంది వణుకు నటిస్తూ.

"అయితే నాకు చెప్పకు" అన్నాడు రవి.

"నాకివాళే తెలిసింది. మీరు తెగ సమర్ధిస్తారే ఆ చుప్పనాతి పద్మకీ రంగారావుకీ సంబంధం ఉందిట. కేంపస్ అంతా గగ్గోలుగా ఉంది" అంది సుందరి.

నోరు తడారి పోయింది రవికి. నోటిలో ఉన్న నేగోణీ గొంతుకలో గుచ్చుకుంది. పొలమారింది. ఒక్క గుక్క నీళ్ళు త్రాగి 'నీకేమైనా మతి పోయిందా? పద్మకి పెళ్ళయింది భర్త ఉన్నాడు.

రంగారావు, పద్మ, పద్మ భర్త నిరించి నాకు బాగా తెలుసు. వాళ్ళందరూ కలసి తిరిగినంత మాత్రాన ఇలా ఊహాగానం ఏమీ బాగులేదు సుందరీ" అన్నాడు బాధగా.

" ఏమండీ మీ పద్మ గురించి ఈ వార్త చెప్పగానే చాలా బాధ వేసిందా? మొన్నెప్పుడో రంగారావు పద్మ ఇంట్లోంచి రాత్రి 10 గంటలకి వస్తుంటే మన ప్రక్కింటి మీనాక్షి సినిమా నుంచి తిరిగి వస్తూ చూసిందట. రంగారావు జుత్తు సరిగ్గా లేదుట. అంతకన్నా రుజువు ఏం కావాలి?' అనడిగింది సుందరి.

'వస్తే?' అన్నాడు రవి.

'నాకు తెలుసు మీరు అలా అంటారని. కాని అప్పుడు పద్మ భర్త నిరించి ఇంట్లో లేడుట" అంది సుందరి.

"అయితే?" అని రెట్టించాడు రవి.

'అంతా మీకు విడమరచి చెప్పాలా? నాకు ఎప్పుడో తెలుసు ఆ సంగనాచి సంగతి వాళ్ళ ఇంట్లో అందరూ అంతే?' అంది సుందరి చేతులు తిప్పుకుంటూ.

'షటప్! నీకు ఏమీ తెలియని మనుష్యుల గురించి అలా మాట్లాడకు. లేని మూడవ వ్యక్తి మీద నిందలు వెయ్యడానికి నోరెలా వచ్చింది? నువ్వు చెప్పింది ఒక్క క్షణం మాట వరుసకి నిజమని ఒప్పుకున్నా నీకు

**రెండు రోజులు గడిచేయి. ఈ రెండురోజులు సుందరి తెగ బిజీగా ఉన్నట్లు కనపడింది. ఏవేవో పుకార్ల గురించి చెప్పడానికి ప్రయత్నిస్తే కదిలి లేచి వెళ్ళేడు రవి మూడవ రోజు రవి ప్రక్కకి చేరిన సుందరి...**



దానిమీద ఎందుకు ఇంత ఆసక్తి? నాకు చెప్పేవు. అంతటితో ఆపు. ఇంకెవరికీ చెప్పకు నీ వల్ల ఇలా అనుకుంటున్నారని పద్మకి గాని విరించికి కాని తెలిస్తే ఎంత బాధ పడతారో!' అన్నాడు ఆవేదనతో రవి.

'సర్లేండి. మీరెప్పుడూ పద్మ మీద ఈగవాలనివ్వరు. ఏమిటి సంగతి? మీకు అలాంటి ఉద్దేశ్యాలు ఉన్నాయేమిటి? జాగ్రత్త. రేపటినుంచి పద్మ ఆఫీసులో కనబడితే పలకరించకండి. అది పలకరించినా మాట్లాడకండి. గుండెలు తీసిన బంటు. ఎంచక్కా అందగాడైన బ్రహ్మచారి రంగారావుని బాగానే పట్టింది' అంది ముక్కుపుటాలెగరేస్తూ సుందరి.

'నీకు ఆడిపోసుకునే ధోరణి క్రొత్తేమీ కాదు. కాని ఈలాంటి వెధవ ప్రేలాపన వల్ల ఎలాంటి అనర్థాలు జరుగుతాయే'' అనివాపోయేడు రవి.

''దానితో మీరు మాటలాడడం కాని వాళ్ళింటికి వెళ్ళడం గాని చేస్తే మనకి గొడవలు తప్పవు' అంది సుందరి అదే ఆఖరు మాట అన్నట్లుగా.

రెండు రోజులు గడిచాయి. ఈ రెండు రోజులూ సుందరి తెగ బిజీగా ఉన్నట్లు కనపడింది. ఏవేవో పుకార్ల గురించి చెప్పడానికి ప్రయత్నిస్తే కదిలి లేచి

వెళ్ళేడు రవి. ముభావంగా. మూడవ రోజురాత్రి నిద్రపోతుండగా రవి ప్రక్కకి చేరిన సుందరి.

"ఏమండీ తరచూ టూర్ల మీద వెళతాడా నిరించి?" అనడిగింది.

"నీకు రంగారావు, పద్మ, నిరించిల ధ్యాస తప్ప ఇంకేమీ లేదా? ... 'పడుకో'" అన్నాడు అసహ్యంగా సుందరి వైపు చూస్తూ సమాధానంగా.

"రంగారావుకి టూర్లు ఉండవు. బాగానే ఉంది' అని దుప్పట్నే గుండెల వరకు లాగి ఊహాలోకంలో పడింది సుందరి.

నిద్రరాక ఆలోచనలో పడిన రవికి పదేళ్ళు అంకితం జరిగిన సంఘటన ఒకటే జ్ఞాపకానికి వచ్చింది. తెల్ల బట్టలు వేసుకుని బస్ కోసం తను నిలబడ్డాడు. బస్‌స్టాప్ ముందరగా పశువులు వెళ్తూ వాటి పని అవి చేశాయి.

ఇద్దరు కుర్రాళ్ళు ఆడుకుంటూ చేతికి దొరికిన ఒక పెద్దరాయిని దాంట్లోకి విసిరి పారిపోయ్యాక నవ్వుకుంటూ. పేడచింది తన బట్టలు పాడయ్యేయి. ఆకతాయితనం వల్ల వేసిన రాయి తనకి బాధని కలిగించింది. తడిపి ఉతుక్కుంటే దాగులుపోయేయి.

కాని ఈనాడు ఏమీ తెలియకుండా సుందరి మిగతా నాగరికులు, తమకి సంబంధం లేనిదాని గురించి చిలవలు పలవలు అల్లి చెత్త ప్రచారం చేసి పద్మ నిరించి రంగారావులకి ఎంత హాని చేస్తారో! 'కడుక్కుంటే పోయేదాగు కాదది' అనుకుని కణతలు నొక్కుకున్నాడు బాధతో రవి.

మధ్యాహ్నం తీరిక దొరకక పోవడంతో ప్రక్కమీదకి చేరగానే నిద్రముంచుకు వచ్చింది.

'రవిగారున్నారా?' అని తలుపు తడితే అప్పుడే స్నానం చేసి కాశ్మీర్ సిల్కు చీరకట్టుకుని వచ్చిన సుందరి తలుపు తీసింది. ఎదురుగా రంగారావు. తడబాటులో పైట జారిందన్న సంగతి గ్రహించలేదు సుందరి.


'రవిగారున్నారా?' అని మళ్ళీ అడిగితే వాస్తవంలోకి వచ్చింది సుందరి. సంభ్రమంతో సుందరికి నోట మాటరాలేదు తడబాటుగా పమిట సర్దుకుంది.

'కాస్త మంచినీళ్ళిస్తారా?' అన్నాడు రంగారావు పరీక్షగా సుందరిని చూస్తూ

'రండి కూర్చోండి' అని లోపలికి వెళ్ళి ఫ్రిజ్ తీసి గ్లాసులోనికి నీళ్ళు వంచి అందించింది గ్లాసుని అందుకుంటుండగా వేళ్ళ కొసలు తగిలేయి. జేబులోంచి రెండు మాత్తర్లు తీసి వేసుకుంటూ "ప్రొద్దున్నుంచీ తల విపరీతంగా పేలి పోతోంది" అన్నాడు రంగారావు.

'అరెరె! వేడి కాఫీతో తీసుకుంటే తల నొప్పి త్వరంగా తగ్గిపోతుంది' అని పరిగెత్తి లోపలికి వెళ్ళి బ్రూ కాఫీ కలిపి తెచ్చి ఇచ్చింది. కాఫీ త్రాగుతూ సుందరిని గమనిస్తున్నాడు రంగారావు. పమిటని జారిపోకుండా దోపి తలలో పిన్నులని సవరించుకోవడానికి రెండు చేతులూ మీదకి ఎత్తింది సుందరి.

'మీరు చాలా అందంగా ఉంటారు. అఫ్‌కోర్సు! మీకు తెలియదని కాదు చెప్పాలనిపించింది చెప్పేను' అని దగ్గరగా వచ్చి నిలుచున్నాడు రంగారావు. మొహంలోకి చివ్వున రక్తం చిమ్మింది. చిన్న ఒణుకు పెదవి మీద చిరుచెమట. కళ్ళెత్తి సూటిగా చూసి ఒక్క అడుగుముందుకు వడేలోగా తలుపు చప్పుడయింది.



దిగులు

"ఏంటోయ్ దిగులుగా వున్నావ్?"

"నా పెళ్ళాం వుద్యోగం కోసం చూస్తోంది"

"సంతోషించక ఏడ్వెందుకు?"

"ఆమె ఉద్యోగం చూసేది నాకే!" అంటూ బొర్‌మన్నాడు.

—వై.వి.రమణ (చీరాల)




# కన్న బిడ్డలను నిందించరాదు

ఈ దిగువ సూచించిన పట్టికలో ఒక కారణమై యుండవచ్చుగదా!

- ◎ పలుమార్లు చదివినను, చెప్పినను గ్రహించేశక్తి క్షీణించి మంద కొడి తనముగా యున్నారా!
- ◎ శ్రద్ధగా చదివి పరీక్షలు వ్రాయుటకు భీతిలేక బెదురుపుట్టుచున్నదా!
- ◎ జ్ఞాపకశక్తి క్షీణించి యున్నారా! చదువు అనగానే గగఃర్పాటుతో తప్పించుకొంటున్నారా!
- ◎ శరీరకముగా గాని మానసికంతో నీరసించి కృషించి యుంటున్నారా!
- ◎ మతిమరుపువలన వస్తువులు పెట్టిన చోటును మరచి నానా అవస్థలకు గురియుగుచున్నారా!

మనస్సు విరక్తి చెందినవారికి నిరుత్సాహమతఃలకు గుణపరచునది

'అనాక్' హోమియోపతి మాత్రలు జ్ఞాపకశక్తి పెంపొందించును.

S. SUBRAHMANYAN,
M.A., B.Sc., M.Ed.,
Kottur, Thanjavur Dist
Doughter Miss.
S. JANAKI First Class in B.Sc., Using 'ANAC'

ANAC®

1. హరితా హోమియో స్టోర్సు షాప్ నం. 9-68 E, దిల్‌సుఖ్ నగర్, హైదరాబాద్-506 660
2. సాగర్ హోమియో స్టోర్సు అబిడ్ రోడ్, హైదరాబాద్. ఫోన్ నం: 45374
3. శిర్డి సాయి ఏజెంసీస్. డోర్. నెం. 26-15-9 ఉడతవారి స్ట్రీట్, గాంధి నగర్, విజయవాడ-520 003
4. సదాశివ మెడికల్ హాల్, హోమియో డీలర్స్. ట్రంక్ రోడ్డు, నెల్లూరు-1
5. స్వామి హోమియో క్లినిక్ & స్టోర్స్. వేంకటేశ్వర టాకీసు ఎదురుగా, గుంతకల్లు-515 801
6. శ్రీనివాసా హోమియో స్టోర్సు, 4/358-B1, నాగరాజపేట, కడప-516 001
7. బాలాజీ మెడికల్ స్టోర్సు, కందుకూరు, ప్రకాశంజిల్లా-523 105
8. స్వాతి ఏజెన్సీస్, హోమియో మెడికల్ షాప్, తుని రోడ్డు, నర్సీపట్నం-531 116, విశాఖజిల్లా
9. శ్రీనివాసా హోమియో స్టోర్స్, ఇన్‌సైడ్ క్రొత్త అజంతా లాడ్జ్ బిల్డింగ్, పాత బస్‌స్టాండ్ కర్నూలు-518 001 (A.P)
10. నవోదయా ఏజెన్సీస్, కాలేజిరోడ్ సర్కిల్, కదిరి-515 591, అనంతపురంజిల్లా AP.
11. హోమియో డ్రగ్ స్టోర్స్, పెద్ద మసీదువద్ద ఒంగోలు-523 001 ప్రొ: డా॥ A. కరీం

పిల్లలకు రూ. 10/- (10 వయస్సు లోపల) పెద్దవారికి రూ. 15/-
రిజిష్టర్ ఖర్చు: 1 సీసా రూ. 6-00
రిజిష్టర్ ఖర్చుతోచేర్చి M.O. చేయవలెను,
V.P.P. స్వీకరించబడదు.
నకిలి చూసి మోసపోవద్దు.

HOMEO CLINIC & RESEARCH CENTRE 5, FIRST ST., SEETHA NAGAR, NUNGAMBAKKAM, MADRAS-600 034.
STOCKISTS INVITED FROM UNREPRESENTED DISTRICTS



రుణం

"మీ రుణం ఎలా తీర్చుకోను శ్రీనూ" కన్నీటితో అడిగింది పద్మ.

"నెలనెలా నీ జీతమిచ్చి" తక్కున చెప్పాడు శ్రీను మనసులో మాటని.

—పద్మశ్రీ (మాణిక్యారం)

తలుపు తీసుకుని లోపలికి వచ్చిన రవిని చూసేసరికి కళ్ళు తిరిగేయి.

గాభరాగా తెలివి వచ్చింది సుందరికి. చూస్తే ప్రక్కన నిద్ర పోతున్నాడు రవి. ఛ! ఏమిటి తనకి ఇలాంటి కల వచ్చింది? తీరని కోరికలు కలలుగా వస్తాయంటారు కొందరు. అంటే గత మూడు రోజులుగా ఆ పుకారు విన్న దగ్గరనుంచీ వాళ్ళ గురించి ఆలోచిస్తుంటే కలలోనికి రావడంలో ఆశ్చర్యం ఏముంది? తెలివి రాకపోతే కలలో ఏమయ్యేదో! కలలోనైనా రంగారావు అంత చొరవ తీసుకుంటుంటే తను అభ్యంతరం ఎందుకు పెట్టలేదు? అసలు రంగారావు తన ఇంటికి వస్తే తలుపు ఎందుకు తీసింది. ఎందుకేమిటి? భర్తకి తెలిసిన వ్యక్తి ఇంటికి వచ్చి తలుపు కొడితే నీళ్ళడిగితే ఇవ్వడంలో తప్పు ఏముంది? అని తనని తాను సమాధాన పరచుకోబోయింది సుందరి.

తృప్తి కలుగలేదు. రంగారావు ఇంటికి వచ్చి నీళ్ళడిగితే ఇవ్వడానికి తనకి అభ్యంతరం లేనప్పుడు రంగారావుకి బాగా తెలిసిన నిరంచి ఇంటికి వెళ్ళడంలో తప్పు ఏముంది? తన గురించి తను బాగా అనుకున్నప్పుడు అప్పు అవకాశం పద్మకి తను ఎందుకు ఇవ్వలేదు? తానే పతివ్రతనని ఇతరులు అలా కాదని తను ఎందుకు తప్పు అంచనా వేసింది?

తనకంటే ఎక్కువ చలాకీగా తిరుగుతూ ఉద్యోగం చేస్తున్న పద్మ అంటే పెంచుకున్న కోపమా? ఆమెకి ఉన్న అవకాశాలు తనకి లేదన్న బాధా?

కలకాబట్టి సరిపోయింది. కాని ఇదే నిజ జీవితంలో జరిగితే ప్రక్క ఇంటి వాళ్ళు పగలు భర్త లేనప్పుడు తన ఇంటికి రంగారావు వచ్చేడని దానికి ఏదో బలీయమైన కారణం ఉందని ప్రచారం చేస్తే తన పరువు ఏమవుతుంది? అమ్మో అని కణతలు నొక్కుకుంది.

వికారంగా ఉంటే బాత్రూంలోనికి వెళ్ళి భళ్ళున వాంతి చేసుకుంది. కాస్సేపయ్యాక స్థిమిత పడి కలత నిద్రలోనికి జారింది సుందరి.

తెల్లవారేక "ఏమండీ పద్మని, నిరంచిని మన ఇంటికి భోజనానికి పిలుద్దామా?" అని సుందరి అడిగితే ఎందుకు మార్పు వచ్చిందో తెలియక నోరు వెళ్ళబెట్టి ఉండి పోయేడు రవి.

*



టీవీ వీడియో ఆంధ్రభూమి

# టాలెంట్ బాంక్

సినిమాతో పోటీపడుతున్న టీవీ .వీడియో కార్యక్రమాల నిర్మాణం దృష్టిలో వుంచుకుని నటీనటులకు సంబంధించిన 'టాలెంట్ బాంక్' ప్రారంభిస్తున్నామని తెలియజెయ్యడానికి సంతోషిస్తున్నాము.

ఔత్సాహిక కళాకారులకు ఈ టాలెంట్ బాంక్ ఒక వరం! టీవీ వీడియో కార్యక్రమాలలో నటించడానికి ఆసక్తిగల కళాకారులు ఈ క్రింది కూపన్ పూర్తిచేసి కట్ చేసి పంపిస్తే ఫోటో, క్లుప్తంగా వివరాలు ప్రచురిస్తాం. అంతేకాకుండా, నిర్మాతలకు అవసరమైతే ఆర్టిస్టుల వివరాలు అందజేస్తాము. ఈ విధంగా మీ మీ టాలెంటును ప్రదర్శించడానికి అవకాశం ఏర్పడుతుంది. ఈ సదవకాశాన్ని నటీనటులు సద్వినియోగం చేసుకోవాలని మనవి.

పేరు ------------------------------------------------

వయసు ------------------------------------------------

ఎత్తు ------------------------------------------------

బరువు ------------------------------------------------

క్వాలిఫికేషన్స్ ------------------------------------------------

అనుభవం (వుంటే) ------------------------------------------------

------------------------------------------------

------------------------------------------------

అడ్రసు ------------------------------------------------

------------------------------------------------

------------------------------------------------

------------------------------------------------

మీ నియమ నిబంధనలకు కట్టుబడి మీనుంచి కానీ, మీద్వారాగానీ వచ్చిన అవకాశాన్ని వినియోగించుకోడానికి నేను సిద్ధంగా ఉన్నాను.

సంతకం.

* ఈ కూపన్‌తో పాటు నా పాస్‌పోర్టు సైజు ఫోటో జత చేస్తున్నాను.

కవర్‌మీద టీవీ వీడియో ఆంధ్రభూమి టాలెంట్‌బాంక్ అని రాసి కేరాఫ్ ఎడిటర్, ఆంధ్రభూమి సచిత్ర వారపత్రిక, 36, సరోజినిదేవి రోడ్, సికిందరాబాద్ — 500 003 అడ్రసుకి పంపించాలి.